
నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
బుధవారం
22-5-2024
పేజీలు 5
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# స్ట్రాంగ్ రూంలను తనిఖీ చేసిన విశాఖ కలెక్టర్



**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్ :** ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. పార్లమెంటు నియోజకవర్గం స్ట్రాంగ్ రూమ్ తో పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను పోలీసు జాయింట్ కమిషనర్ ఫక్కీరప్పతో కలిసి తనిఖీ చేశారు. ప్రతి గదికీ వేసిన తాళాలను, సీళ్లను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరు, వాటి ద్వారా రికార్డయ్యే మానిటరింగ్ రూమ్‌ను పరిశీలించారు. భద్రతా సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారి వెంట స్వతంత్ర, రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.

# మే 13న వైసీపీకి సమాధి కట్టేశారు!

**- జూన్ 4న ఆ పార్టీకి పెద్దకర్మ**

**- విశాఖలో రఘురామ రాజు సంచలన వ్యాఖ్యలు**

**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్ :** వైసీపీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందని జూన్ 4వ తేదీన ఆ పార్టీకి పెద్ద కర్మ అని ఉండి టీడీపీ అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు సంచలన ఆరోపణలు చేశారు. ఉత్తరాంధ్రలో పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం విశాఖ బీజ ేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజుతో కలసి సీతమ్మధారలో ఆయన విలేకరులతో మాటా డారు. ఈ నెల 13వ తేదీన వైసీపీని ప్రజలు తిరస్కరించి సమాధి కట్టేశారని , ఒకవిధంగా ఆ పార్టీ 13వ తేదీన మిగతా 2లో





# నారీమణులు ఎవరికి పట్టం కట్టేనో!

**-అత్యధికంగా పోలైన మహిళల ఓట్లు**

**-ఆ ఓట్లపైనే ఆధారపడి ప్రభుత్వ ఏర్పాటుపై ఆశతో ఉన్న జగన్, చంద్రబాబు**

**జగన్ మోహన్ రెడ్డిని నవరత్నాలు గెలిపిస్తాయా?**

**-చంద్రబాబుకు సూపర్ సిక్స్ పథకాలు కుర్చీ ఎక్కిస్తాయా?**

**గొర్లె సూరిబాబు**
**(విజయనగరం -మేజర్ న్యూస్):**

రాష్ట్ర రాజకీయాల్లో నారీ మణుల ఓట్ల తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నారా..?మహిళల ఓట్లే కీలకం కానున్నాయా అంటే అవుననే సమాధానం వస్తోంది.ఇందుకు కారణం కూడా లేకపోలేదు. మే 13న జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో మాహిళా ఓటర్లు అధికంగా పాల్గొనడమే ఉదాహరణ గా చెబుతున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలన లో నవరత్నాలను పక్కాగా అమలు చేశారు.మహిళలకు సంబందించిన పథకాలను ఎక్కువ గా అమలు చేశారు.ఎన్నికల ప్రచారంలో జగన్మోహన్ రెడ్డి మీ ఇంటిలో మంచి జరిగి ఉంటే ఓటెయ్యండి అని పదేపదే ప్రజలకు విన్నవించారు. దేశంలో మరెక్కడా జరగని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ లో అమలు చేశారు.మహిళా ఓటర్లు అధికంగా ఓటింగ్ లో పాల్గొనడంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశతో ఉన్నారు.2019 ఎన్నికల్లో వచ్చిన ఎమ్మెల్యేల కంటే అధికంగా వస్తాయని ఎం.పి.లు అధికంగా గెలుస్తామని ఐ ఫ్యాక్ మీటింగ్ లో ప్రకటించారు. ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వ్యతిరేకత పైనే ఆధార పడినట్లు తెలుస్తోంది. చంద్రబాబు నాయుడు 2014లో ఇచ్చిన మిగతా 2లో

# అనకాపల్లి జిల్లాలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

**-రికార్డుల్లేని 55 వాహనాలు సీజ్ -నాగులాపల్లిలో 41 బైక్‌లు, ఒక ఆటో -అనకాపల్లిలో 10 బైక్‌లు, మూడు ఆటోలు**

**అనకాపల్లి, మే 21, మేజర్ న్యూస్:** జిల్లాలోని మునగపాక మండలం నాగులాపల్లి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో భారీ ఎత్తున రికార్డ్స్ లేని ద్విచక్ర వాహనాలు (41), ఆటో (1) ను మునగపాక పోలీసులు మంగళవారం సీజ్ చేసారు. ఎలమంచిలి సిఐ గఫూర్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు పరవాడ సబ్ డివిజన్, ఎలమంచిలి సర్కిల్ సిఐ గఫూర్ ఆధ్వర్యంలో మునగపాక ఎస్సై ప్రసాదరావు, పరవాడ సబ్ డివిజన్ సిఐలు / ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు సిబ్బందితో మంగళవారం ఉదయం నాగులాపల్లి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి భారీ ఎత్తున రికార్డ్స్ లేని ద్విచక్ర వాహనాలు, ఆటోను కలిపి మొత్తం 42 వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా నాగులాపల్లి గ్రామస్తులతో సీఐ గఫూర్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు చెలరేగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే అనుమానస్పద ప్రాంతాల్లో ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామని మిగతా 2లో



# పోలీస్ పహారా!



**విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్ :** ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో విశాఖ పోలీసులు అప్రమత్తంగా ఉంటున్నారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ ఆదేశాలతో మంగళవారం వన్‌టౌన్ పోలీసులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ చేపట్టారు. సమస్యాత్మక ప్రాంతాల్ని గుర్తించేందుకు పారా మిలటరీ దళాల సాయాన్ని తీసుకున్నారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాణిబొమ్మ, ఎంవీడీఎం హైస్కూల్, చిలకపేట, ఉడ్‌యార్డ్ వీధి, కొత్తరోడ్డు, వెలంపేట, పండా వీధి, ప్రసాద్ గార్డెన్స్, మార్కెట్ ఏరియాల్లో గస్తీ కాశారు. శాంతిభద్రతల పరిరక్షణకు అంతా సహకరించాలని సీఐ భాస్కర్, ఎస్ఐ పురుషోత్తం, ఏఎస్ఐ వెంకటలక్ష్మి, సిబ్బంది కోరారు.



# కబ్జా చేసుకో..స్టే తెచ్చుకో !

**-రాజకీయ నాయకులు, అధికారుల అండతో రెచ్చిపోతున్న కబ్జాదారు**

**-రెవెన్యూ, జీవీఎంసీ అధికారుల్లో ఎవరి వాటా ఎంత ?**

**-సానిక నేత, మీడియా పతినిది చేతిలో రూ.లకకు లకలు**





**గాజువాక, మే 21, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం లో ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసుకో కోర్టు నుంచి స్టే తెచ్చుకొని దర్జాగా నిర్మించుకోవచ్చు అని రాజకీయ నాయకులు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఎన్నికలవేళ వారికి కలిసి వచ్చింది దానికి తోడు గాజువాక తాసిల్దార్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న వీఆర్వో అండ మరింత ఉండడంతో భూ కబ్జాదారులు రెచ్చిపోయి ప్రభుత్వ భూమిని కబ్జా చేశారనీ నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించిన కథనానికి జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు ,రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమిని భూకబ్జాదారుల నుంచి రక్షించేటట్లు నటించి కోర్టు నుంచి స్టే తెచ్చుకొని దర్జాగా నిర్మించుకో అని కబ్జాదారులకు సలహాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది. గాజువాక తాసిల్దార్ కార్యాలయం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జాదారులు దర్జాగా కబ్జా చేస్తుంటే రెవెన్యూ అధికారులకు మట్టుగా ఏమి పట్టలేనట్టు వ్యవహరిస్తున్నారు. జీవీఎంసీ 88 వ వార్డు దువ్వాడ లోనిగాంధీనగర్ సర్వే నంబర్ 107 గెడ్డను ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. అదే ప్రాంతంలో సంధ్యా నగర్ ఆర్చ్ దగ్గర ఉన్న సర్వేనెంబర్ 140/5 ప్రభుత్వ స్థలంలో భూ కబ్జాదారులు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. ఈ భూకబ్జాలకు గాజువాక తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న మిగతా 2లో

# పైడితల్లమ్మకు భక్త నీరాజనం

**అంబరాన్ని తాకిన అంజలి రథోత్సవం**

**80ఏళ్ల తర్వాత పండగ నిర్వహించడంతో భారీగా తరలివచ్చిన భక్తజనం**



**పూసపాటిరేగ, మే 21, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంపడం గ్రామంలో పైడితల్లమ్మ రథోత్సవం కనుల పండుగగా మంగళవారం జరిగింది.80 ఏళ్ల కిందట పైడితల్లమ్మ పండగను నిర్వహించడంతో తాజాగా పైడితల్లమ్మ పండగను నిర్వహించడంతో జిల్లా నలుమూలల నుంచి భక్తులు మిగతా 2లో

## సజావుగా 'పది' సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

**జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్**



విశాఖపట్నం, మే 21, మేజర్‌న్యూస్ : ఈ నెల 24 నుంచి జరగనున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పదో తరగతి సప్లిమెంటరీ, ఆం.ప్ర.సార్వత్రిక విద్యాపీఠం ( ఓపెన్ స్కూల్ ) నిర్వహించే పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై మంగళవారం ఉదయం ఆయన ఛాంబరులో సమన్వయ సమావేశాన్ని జెసీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని మిగతా 2లో

# చేయి తడిపితే 'రెవెన్యూ'లో ఏ పనైనా ఈజీయే!

**-అడ్డు, అదుపు లేకుండా ప్రభుత్వ భూముల ఆక్రమణ**

**చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**

పరవాడ, మే 21, మేజర్ న్యూస్ రెవెన్యూలో కొందరి అధికారుల చేతులు తడితే ఏ పనైనా చేసుకోవచ్చు ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవచ్చు, గెడ్డ వాగులు ఆక్రమణ చేయవచ్చు, అవసరం అనుకుంటే తాసిల్దార్ కార్యాలయాన్ని కూడా ఆక్రమించవచ్చు అనేది ప్రస్తుతం పరవాడలో జరుగుతున్న వింత పరిస్థితి.మండల కేంద్రమైన పరవాడలో సెంటు భూమి 10 లక్షలు పలుకుతున్న సమయంలో ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు పెరిగిపోతున్నాయి రెవెన్యూ అధికారులు ఎన్నికల హడావుడిలో ఉండడంతో ఆక్రమణలకు అడ్డుకట్టు వేయలేకపోతున్నారని ప్రజలు అనుకుంటున్నారు అయితే ఇక్కడ మాత్రం కొందరు రెవెన్యూ అధికారులు అండదండలతో ప్రభుత్వ భూములలో ఆక్రమణదారులు దర్జాగా తమ నిర్మాణాలను చేసుకుంటూ పోతున్నారు. తాసిల్దార్ నుండి వీఆర్ఏ వరకు ఆక్రమణదారులకు తమ సహాయ సహకారాలు అందించడంతోనే అక్రమ కట్టడాలు పూర్తవుతున్నాయని ఇక్కడ స్థానికులు మిగతా 2లో



## మొక్కులు తీర్చుకుంటున్న ఎమ్మెల్యే బడ్డుకొండ దంపతులు



పూసపాటిరేగ : మండలంలోని వెంపడం గ్రామంలో శ్రీ పైడితల్లమ్మ జాతరోత్సవం ఘనంగా ప్రారంభమైంది. పెద్ద తాడివాడకు చెందిన గొట్టుముక్కల వెంకట సూర్యనారాయణ రాజు ( వాసు రాజు ) పర్యవేక్షణలో అమ్మవారి ఘటాలను గ్రామ కంఠం మధ్య చదురు గుడిని ఏర్పాటు చేయడంతో అమ్మవారు ముక్కులను తీర్చుకునేందుకు భక్తులు పోటెత్తారు. అమ్మవారు మొక్కులను తీర్చుకునేందుకు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సతీ సమేతంగా హాజరవగా వాసు రాజు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను అందించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీస్ శాఖ భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. పార్టీలకు చెందిన ఎటువంటి కటౌట్లను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పౌరాణిక నాటకాలు మినహా ఇటువంటి డ్యాన్స్ కార్యక్రమాలకు అనుమతించలేదు. అమ్మవారి అపురూప ఘట్టమైన అంజలి రథం ఘట్టాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు.

### ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

ఆమదాలవలస, మే 20,:రాజీవ్ గాంధీ సేవలు దేశం ఎప్పటికీ మరువదని ఆమదాలవలస కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సనపల అన్నాజీ రావు అన్నారు. మంగళవార స్థానిక ఆముదాలవలస పట్టణం వన్ వే వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సన్నపల అన్నాజీ రావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది, ఈ సందర్భంగా సనపల అన్నాజీ రావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గారు దేశ ప్రధానిగా ఉన్న సమయంలో విప్లవాత్మకమైన మార్పులు చేసి చరిత్రలో ఆయన కంటూ సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్నారని దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనుడు రాజీవ్ గాంధీ గారు అని దేశానికి అత్యంత పిన్న వయస్సు గల ప్రధానిగా ఆయన సేవలు అందించారని అలాగే యుద్ధ సమయంలో ప్రత్యర్థులకు దీటుగా సమాధానం ఇచ్చారని ఈరోజు ఉన్న ఈ భారతదేశం ఆధునిక ప్రపంచానికి పునాదిరాయి ఆనాడు రాజీవ్ గాంధీ వేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ బొడ్డేపల్లి గోవింద గోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లక్కినేని నారాయణరావు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బషవ షణ్ముఖరావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు బొడ్డేపల్లి రవికుమార్, సరుబుజ్జిలి మండల అధ్యక్షులు దాలయ్యా, బొడ్డేపల్లి శ్రీనివాసరావు, పూజారి త్రినాధ్ , పప్పల అప్పారావు, సనపల వాసుదేవరావు మరియు తదితరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గంజాయి తో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులు అరెస్టు

- తెర్లాం మే 21 ( మేజర్ న్యూస్) స్థానిక అడ్డరోడ్ సెంటర్లో కిలోన్నర గంజాయి తో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు మంగళవారం అరెస్ట్ చేసి నట్టు ఎస్.ఐ. ఆర్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మెరక ముడిదాం మండలం రామయ్య వలస గ్రామానికి చెందిన ఒకరు పులి గుమ్మి నుంచి ఒకరు అలాగే స్థానిక మండలం రంగప్పవలస గ్రామానికి చెందిన ఓ కరుమొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం బొబ్బిలి కోర్టుకి తరలించినట్టు ఆయన తెలిపారు.

## అన్నదానం మహాదానం

- దయచేసి మిగిలిన ఆహారాన్ని వృధా చెయ్యకండి
- అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ సభ్యులు
- పలు ముఖ్య కూడలిలో అన్నవితరణ



శ్రీకాకుళం మే 21(మేజర్ న్యూస్ ):అన్నదానం మహాదానమని, దయచేసి మిగిలిన ఆహారాన్ని వృధా చెయ్యకండని స్థానిక ఏడు రోడ్ల కూడలిలో జరిగిన అన్నదాన సేవలో అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ సభ్యులు మంగళవారం అన్నారు. ఈ రోజు ట్రస్ట్ సభ్యులు పతివాడ భీమనాయుడు పెళ్లి రోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు శ్రీవల్లి ప్రజలకు ఏదో ఒక రూపంలో సేవ చెయ్యాలనే మంచి ఆలోచనతో పలు ముఖ్య కూడలిలో సుమారు రెండు వందల నిరు పేదలకు అన్నదాన వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ వేడుకలకు చాలా డబ్బులు ఖర్చు పెట్టే బదులు మంచి కార్యక్రమాలలో బాగమవ్వాలని, రక రకాల వేడుకలలో మిగిలిన ఆహారాన్ని వృధా చేస్తున్నారని, ఆలా కాకుండా కొన్ని స్వచ్ఛంద సంస్థలకు మిగిలిన ఆహారం కోసం సంప్రదిస్తే వారే వచ్చి మిగిలిన ఆహారాన్ని పది మందికి పంచిపెడతారన్నారు. అలాగే అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ సేవలను నిరంతరం కొనసాగిస్తూ, సామాజిక బాధ్యతతో ముందుకు వెళ్తామని, సేవలను విస్తృతం చేస్తామన్నారు. మిగిలిన ఆహారం కోసం అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ ని గాని, సామాజిక సేవకులు ఉర్లం శివతేజను (87909744902) చరవాణి ద్వారా సంప్రదించాలన్నారు.

### దాడి తల్లి అమ్మవారి సిరిమానును దర్శించుకున్న ఎంపి, ఎంఎల్ఏ



బొబ్బిలి మే 21 మేజర్ న్యూస్:శ్రీ శ్రీ శ్రీ దాడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా మంగళవారం గొల్లపల్లి గ్రామంలో దాడితల్లి అమ్మవారి ని ఎంపి బెల్లాన చంద్రశేఖర్ధ, ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ర్శనం చేసుకున్నారు. తొలుత గొల్లపల్లి లో ఉన్న దాడి తల్లి అమ్మవారి ని దర్శించుకున్నారు. అనంతరం సిరిమాను వద్దకు వెళ్ళి ఎంపి బెల్లాన చంద్రశేఖర్ , ఎంఎల్ఏ శంభంగి వెంకట చిన అప్పలనాయుడు కొబ్బరి కాయలు కొట్టారు. వీరితో పాటు వైస్సార్సీపీ పార్టీ విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి. బొత్స ఝాన్సీ లక్ష్మి ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు, బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, రామభద్రపురం జెడ్పీటీసీఅప్పికొండ సరస్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సత్ప్రవర్తనతోనే ఖైదీలలో మార్పు

- జిల్లా జడ్జి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి

పార్వతీపురం,**మే 21, మేజర్‌న్యూస్:** జైలులో ఉండే ఖైదీలకు సత్ప్రవర్తనతోనే మార్పు రావాలని జిల్లా జడ్జి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. సోమవారం సబ్ జైలును జిల్లా జడ్జి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలతో మాట్లాడుతూ వారికి సరైన ఆరోగ్య తనిఖీలు చేస్తున్నారో లేదోనని ఆరా తీశారు. మంచి భోజనం, వసతి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ కాలం జైల్లో ఎంత మంది ఖైదీలు ఉన్నారు. అలాంటి వారికి ఇప్పటి వరకూ ఎందుకు బెయిల్ రాలేదని జైలు వార్డెన్ మోహన్ బాబును అడిగారు. బెయిల్ కోసం దరఖాస్తు చేయని ఖైదీలు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొన్ని సార్లు క్షణికావేశంలో చేసిన తప్పుకు జైలు జీవితం గడపవలసి వస్తోందని ఆయన పేర్కొన్నారు. మీరు జైలులో ఉంటే బయట ఉండే నీ కుటుంబం పరిస్థితి గురించి ఆలోచించారా, అనాలోచిత నిర్ణయాలు మంచిది కాదని బైటకు వచ్చిన తరువాతైనా కుటుంబం కోసం సన్మార్గంలో నడవాలని జిల్లా జడ్జి హితవు పలికారు. ఖైదీల హాజరు పట్టికను పరిశీలించి జైలు సిబ్బందికి పలు సూచనలు చేశారు.



## నేడు మెట్ట మగ్గూరులో ఉచిత కంటి వైద్యశిబిరం.



వంగర మే 21 మేజర్ న్యూస్ నేడుమెట్ట మగ్గూరు రామమందిరం వద్ద ను ఎంచుకుంది బుదవారం నాడు ఉదయం 9 గంటలకు రాగోలు జెమ్స్ హాస్పటల్‌కంటి వైద్యులు చే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించ నున్నారు. జేమ్స్ హాస్పటల్ డాక్టర్ అప్పల కొండ తో ఉచితంగా కంటివైద్యపరీక్షలు చేయనున్నట్లు జేమ్స్ హాస్పటల్ ఏరియా మేనేజర్ ఏ. అబ్రహం, పి అర్ ఓ వై.కన్నారావు తెలిపారు.డాక్టర్ కంటిపరీక్ష లునిర్వహించనున్నట్లుపేర్కొన్నారు. మగ్గూరు గ్రామానికి చెందిన జి.కె.నాయుడు ఆద్వర్యం లో ఈ శిబిరం ఏర్పాటు ఆపరేషన్ కు ఎంపికైన వారిని రాగోలు జెమ్స్ హాస్పటల్ కుతరలించనున్నట్లు వివరించారు. వివిధరకాల కంటి తనిఖీలు చేస్తారు.ఇందులో ఆపరేషన్‌కు కాకుండా పలు రకాల ఇబ్బందులుతో బాద పడుతున్నవారికి అవసరమైన మందులు సరఫరా చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

# ఖరీఫ్ సీజన్ కు రైతులకు విత్తనాలు సిద్ధం

### జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్

పార్వతీపురం మే 21 మేజర్ న్యూస్.. పార్వతీపురం మన్యం జిల్లా రైతాంగానికి ఖరీఫ్ సీజన్ కు సంబంధించి విత్తనాల పంపిణీకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే రాబర్ట్ పాల్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పలు విషయాలను వెల్లడించారు. రైతులకు పంపిణీ చేసేందుకు 29283 క్వింటాళ్ల విత్తనాలు (అపరాలు, చోడి, వేరుశనగ, వరి) రాయితీలపై సంబంధిత రైతు భరోసా కేంద్రాలు వద్ద రైతులకు అందించేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. షెడ్యూల్డ్ మండలాల్లో గిరిశిఖర గిరిజన రైతులకు 90% రాయితీపై అందించేందుకు 9981 క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 70 వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు చేయనున్నట్లు అంచనాతో 26416 క్వింటాళ్ల విత్తనాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. గిరిజన మండలాల్లో చిరుధాన్యాల సాగుకు అవసరమైన 110 కి" విత్తనాలు 90% సబ్సిడీకి అందిస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ పంటకు ముందుగా సాగు చేసే పచ్చిరొట్ట పంటల విత్తనాలు కట్టిజనులు 820, పిల్లి పెసర 63, జీలుగా 1488 కి"కేటాయించగా అందులో 1300 కింటాలు ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలకు చేర్చామని మరో వారం రోజుల్లో మిగిలిన మొత్తం చేర్చేస్తామని తెలిపారు. వీటితోపాటు కంది 197 కి"వేరుశనగ 206 కి"అపరాలు 47 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు సంబంధిత ఆర్బీకెలలో తమ పేర్లను నమోదు చేసుకొని రైతు వాటర్ మొత్తాన్ని చెల్లించి విత్తనాలు పొందాలని గత ఏడాది మాదిరి ఎకరా భూమి గల రైతుకు 20 కేజీల వరి విత్తనాల బస్తా గరిష్టంగా ఐదు ఎకరాలకు ఐదు బస్తాలు అందజేయనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరంతర నిఘాలో స్ట్రాంగ్ రూంలు

పార్వతీపురం, మే 21: స్ట్రాంగ్ రూమ్ ల వద్ద నిరంతర బందోబస్తుతో పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ అన్నారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్ లను మంగళవారం పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ తో కలసి ఉద్యాన కళాశాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎంల భద్రతపై అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవిఎంలకు మూడంచెల భద్రత కల్పించడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల తాళాలను వాటికున్న సీళ్లను, సిసి కెమేరాల పనితీరును క్షుణంగా పరిశీలించారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును, జిల్లా ఆర్మ్ డ్ , సివిల్ పోలీస్ బంధోబస్తును పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణంతోపాటు చుట్టుప్రక్కల ప్రాంతాన్ని నో ఫ్లై జోన్ గా ప్రకటించడం జరిగిందన్నారు. పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు రోజు వరకు స్ట్రాంగ్ రూమ్ లకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి సమన్వయ లోపం రానివ్వకుండా ప్రత్యేక పోలీస్ అధికారుల పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూమ్ ల భద్రతను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, కంట్రోల్ రూం ఇన్చార్జి, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులు తనిఖీ.

రేగిడి మేజర్ న్యూస్, మండలం వావిలవలస పంచాయతీ చాకలివానిబంద చెరువు లో జరుగుతున్న ఉపాధి పనులను ఏపిఓ ఎస్ హరినాథ్ మంగళవారం పరిశీలించారు.చెరువులో పని చేస్తున్న 265మంది వేతనదారుల మస్తర్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన వేతనదారులతో మాట్లాడుతూ రెండు పూటలా కొలతల ప్రకారం పని చేసినట్లైతే మూడు వందల రూపాయలు వేతనం వస్తుందని చెప్పారు.మేట్లు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు రెండు పూటలా పంపించాలని తెలిపారు.

ప్రతి వేతనదారులు తప్పని సరిగా మంచి నీరు తీసుకుని రావాలని అన్నారు.సన్న చిన్నకారు రైతులు పండ్ల తోటలు వేసుకోవడానికి అవకాశం ఉందని, తోటలు ఉన్న రైతులకు కందకాలు తవ్వుకొనుటకు, చెట్టు చుట్టూ ట్రెంచ్ లు తవ్వుకొనుటకు అవకాశం ఉందని తెలిపారు.ఈయనతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ భవానీ, మేట్లు పాల్గొన్నారు.

## కష్టం సొమ్ము పరాయి పాళ్ళు కాకుండా భద్రపరుచుకోవాలి

బాడంగి. మే 21. (మేజర్ న్యూస్):ఎండనక వాననక ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులు దొంగల పాలు కాకుండా జరభద్రంగా దాచుకోవాలని ఎస్ ఐ ఆర్ జయంతి అన్నారు మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మీరు సంపాదించిన నగలు, నగదు, అతి విలువైన వస్తువులు బీరువాలో భద్రపరిచి తాళం వేసి ఆ తాళం చెవులు మాత్రం టీవీలేదా బీరువా మీద నిర్లక్ష్యంగా పడవేసి ఉపాధి పొలం పనులకు వెళ్ళిపోతున్నారని దీంతో తెలిసినవారే ఇంట్లోకి వచ్చి ఆ తాళం చెవితో బీరువా తెరిచి విలువైన సామాన్లు దొంగలించబడే అవకాశం ఉందని కావున ఇంటి యజమాని తప్పనిసరిగా బీరువా ఇంటి తాళాలు చెవులు జరభద్రంగా ఉంచుకోవాలని ఆమె అన్నారు ఇంటికి తాళాలు వేయకుండాఆరు బయట అధమరిచి నిద్ర పోకూడదని అనుమానించదగ్గ వ్యక్తులు గ్రామాల్లో తిరిగేటప్పుడు తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె అన్నారు

# చెరువు ఊబిలో కూరుకుపోయి రైతు మృతి

%లక్కవరపుకోట మే )మండలం లోని రంగరాయ పురం గ్రామానికి చెందిన కరెడ్ల వెంకట రమణ (64) అనే రైతు గేదెలను చెరువు లో నుంచి బయటకు తోలేందుకు వెళ్లి ఊబిలో కూరుకు పోయి మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం వెంకటరమణ వ్యవసాయ పనులు ప్రస్తుతం ఏమి లేక పోవడం తో పశువుల్ని రోజు మేపేందుకు తీసుకు వేలుతుండేవాడు రోజు లాగానే మంగళవారము రామప్ప చెరువు సమీపం లో పశువులను తోలుకు వెళ్లగా అవి కొంత సేపు మేత మేసి చెరువులోకి దిగి పోవడం తో వాటిని బయటకు తోలేందుకు నీటిలోకి దిగిన వెంకట రమణ ఊబిలో కూరుకుపోయి ఊపిరాడక చనిపోయాడని అతనితో పాటు పసువులు మేపేవారు అది ఆలస్యంగా గమనించి కాపాడే ప్రయత్నం చేయగా అప్పటికే చనిపోవడము తో కుటుంబసభ్యులు బోరున విలపిస్తున్నారు మృతునికి భార్య ఇద్దరు కుమారులు వున్నారు ఆదివారం పాము కాటుకు గురి అయి ఇదే గ్రామానికి చెందిన రైతు మరణించగా ఇప్పుడు మరొక రైతు ఒక రోజు తేడాతో ఇద్దరు ప్రమాద వశాత్తు చనిపోవడము తో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు చనిపోయిన ఇద్దరు మంచి వ్యక్తులు కావడం తో అందరు విచారం వ్యక్తం చేస్తున్నారు ఎల్ కోట పోలీస్ లకు సమాచారం తెలిసి సంఘటన స్థలానికి వచ్చి దర్యాప్తు చేస్తున్నారు కేసు నమోదు చేసి మృతిని బాడీ ని పోస్ట్ మార్టం చేసేందుకు ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు వి ఆర్ ఓగణేష్ శవపంచనామా నిర్వహించారు

## గ్రంధాలయాలంలో కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం

గొలుగొండ గొలుగొండ శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, చైర్ గేమ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు హాజరైన గొలుగొండ ఏఎస్సై పూర్ణచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంధాలయానికి వచ్చే అలవాటు చేసుకోవాలని చెప్పారు. గ్రంధాలయాలకు రావడం వల్ల విజ్ఞానం పెరుగుతుందని ఎప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..




### పాత బొబ్బిలి సరే పోలమ్మ అమ్మవారి సిరిమాను ను దర్శించుకున్న బేబినాయన, సుజయ్ నాయనా



బొబ్బిలి: మే 21 :మేజర్ న్యూస్:పాతబొబ్బిలి గ్రామ ప్రజల ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ సరేపోలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, ఉమ్మడి అభ్యర్థి బేబినాయన మంగళవారం సిరిమాను ను దర్శించుకున్నారు. తొలుత సరే పోలమ్మ అమ్మవారి ఆలయం వద్దకు వెళ్లి పూజా కార్యక్రమాలు లో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మరియు ప్రజల ఆహ్వానం మేరకు ఈరోజు సాయంత్రం పాతబొబ్బిలిలో గల నాయుడు వీధిలో వేంచేసియున్న అమ్మవారిని దర్శించుకొని రథమ్మానుపై కొబ్బరికాయ కొట్టి ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు.

## రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు



**మాడుగుల మే 21, మేజర్‌న్యూస్:**మే నెలలో మాడుగుల మండలంలో గడచిన 20 రోజులలో 9 రోజులపాటు వర్షపాతం నమోదైందని, ఈ నెల సాధారణ వర్షపాతం 120 మిల్లీ మీటర్లు కాగా ఇప్పటికే 98 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని మండల వ్యవసాయాధికారి వాసుదేవరావు తెలిపారు. మంగళవారం ఈయన మాట్లాడుతూ ఈ వర్షాలు వేసవి దుక్కులకు అనుకూలమన్నారు. అంతేకాకుండా పచ్చిరొట్ట పైర్ల పెంపకానికి కూడా ఈ వర్షాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ పచ్చిరొట్ట పైర్ల పెంపకానికి అవసరమైన జీలుగు, కట్టి జనుము, పిల్లి పెసర విత్తనాలు రాయితీపై అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జీలుగు కేజీ పూర్తి ధర రూ.88 కాగా రాయితీ రూ.44 పోను రూ.44 చెల్లించాలన్నారు. కట్టిజనుము ఒక కేజీ పూర్తి ధర రూ.88, రాయితీ ధర రూ.44, రైతు కట్టవలసిన ధర రూ.44 అన్నారు. పిల్లి పెసర ఒక కేజీ పూర్తి ధర రూ.134, రాయితీ ధర రూ. 67, రైతు కట్టవలసిన ధర రూ. 67 అన్నారు. అవసరమైన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు తీసుకొని తమ గ్రామం లో ఉన్న రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించి తమ పేరు నమోదు చేసుకుని రాయితీ పోను రైతు కట్టవలసిన ధర చెల్లించినట్లయితే రెండు నుంచి మూడు రోజులలో విత్తనాభివృద్ధి సంస్థ నుండి విత్తనాలు తెప్పించి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

### కొలువుతీరిన మాడుగుల మోదకొండమ్మ



**మాడుగుల మే 21, మేజర్‌న్యూస్:**ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ అమ్మవారు మంగళవారం ఉదయం శతకం పట్టు వద్ద కొలువు తీరారు. ఆలయ సిద్ధాంతి భమిడిపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి ముహూర్తం ప్రకారం మంగళవారం ఉదయం అమ్మవారి ఘటాలు పాదాలు ఆలయం దగ్గర నుండి బయలుదేరి భారీ ఊరేగింపుగా శతకం పట్టు వద్ద అమ్మవారికి కొలువు ఏర్పాటు చేశారు. కోలాటాలు భజనలు చేసుకుంటూ ఊరేగింపులో పాల్గని ఈ కార్యక్రమంలో పండుగ కళ తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మాడుగుల చెందిన గ్రామ పెద్దలు అమ్మవారి పాదాలు ఘటాలు శిరస్సున ధరించి ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు.

**ప్రకటన**

నా క్లైంటు అయిన శ్రీ తీగెల సూర్యమణి గారికి స్వార్జితమైనటువంటిన్ని.

1వ అయిటమ్ ఆస్తి:
విశాఖపట్నం జిల్లా, చినగంట్యాడ గ్రామపంచాయితీ, చినగంట్యాడ గ్రామం తాలూకు సర్వే నెం. 180-7 రులో భాగమైనటువంటి 600 చ..గ..లు విస్తీర్ణం గలిగిన ఖాళీ నివేశన స్థలమును శ్రీ సంద్రాన పైడితల్లి వగైరాల వద్ద నుండి తే. 29-10-1986 దీ గల 1వ పుస్తకం, దస్తావేజు నెం. 8133/1986 రుగా విశాఖపట్నం జాయింటు సబురిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన క్రయదస్తావేజు మూలంగా క్రయంపొందియున్నారు.

సదరు స్థలమునకు హద్దులు:
తూర్పు : మాతాలూకా స్థలము
దక్షిణం : మా తాలూకు స్థలము.
పడమర : కర్రి తాత గారి తాలూకు స్థలం.
ఉత్తరం : మా తాలూకు స్థలము.

2వ అయిటమ్ ఆస్తి:
విశాఖపట్నం జిల్లా, చినగంట్యాడ గ్రామపంచాయితీ, చినగంట్యాడ గ్రామం తాలూకు సర్వే నెం. 180-7 రులో భాగమైనటువంటి 458.1/2 చ..గ..లు విస్తీర్ణం గలిగిన ఖాళీ నివేశన స్థలమును శ్రీ సంద్రాన పైడితల్లి వగైరాల వద్ద నుండి తే. 04-06-1988 దీ గల 1వ పుస్తకం, దస్తావేజు నెం. 3905/1988 రుగా విశాఖపట్నం జాయింటు సబు రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన క్రయదస్తావేజు మూలంగా క్రయం పొందియున్నారు.

సదరు స్థలమునకు హద్దులు:
తూర్పు : రాజన్న సన్యాసిగారి స్థలం
దక్షిణం : తీగెల సన్యాసయ్య గుప్త గారి ఖాళీ స్థలము.
పడమర : మీ తాలూకా స్థలము.
ఉత్తరం: తీగల వెంకటరమణయ్య గారి తాలూకు స్థలము.

సదరు పైన ఉదహరించిన రెండు అయిటమ్ ఆస్తుల తాలూకు అనగా తే. 29-10-1986 దీ గల 1వ పుస్తకం, దస్తావేజు నెం. 8133/1986 రు మరియు తే. 04-06-1988 దీ గల 1వ పుస్తకం, దస్తావేజు నెం. 3905/1988 రు గలిగిన రెండు దస్తావేజులను తే. 04-05-2024 దీన కొత్తవలస కే.కోటపాడు రోడ్డు నందు గల పాత యింటి నుండి ఖాళీ చేయు సమయంలో పోగొట్టుకొనియున్నారు. సదరు పోగొట్టుకున్న దస్తావేజు నిమిత్తం తే. 29.04.2024న కంప్లైంటును దాఖలు చేసియున్నారు.

కావున సదరు రెండు దస్తావేజులు ఎవ్వరికైననూ దొరికిననూ, సదరాస్థిపై నేటి వరకూ ఎవ్వరికైననూ క్లైములు, లీగల్ డిస్ప్యూట్లు, కోర్టు కేసులు, కోర్టు అటాచ్మెంట్లు, ఛార్జీలు, తనఖాలు, క్రయములు, క్రయరోణీలు వగైరా ఎట్టి అన్యాక్రాంతములు యున్ననూ మరియు ఎవ్వరికైననూ అభ్యంతరములు ఎవ్వరికైననూ యున్న యెడల ఏడు దినముల (7) లోగా తెలియపరచవలసినదిగా కోరుచున్నాము.

SAGAR MANDA, ADVOCATE
DOOR NO. 49-34-12/2, FIRST FLOOR, OPP. SUB-REGISTRAR'S OFFICE, AKKAYYAPALEM, VISAKHAPATNAM - 530 016, Ph: 92994 52612

**ప్రకటన**

నా క్లైంటు అయిన శ్రీ తీగెల వెంకటరమణ ఉరఫ్ వెంకటరమణయ్య గారికి స్వార్జితమైనటువంటిన్ని.

1వ అయిటమ్ ఆస్తి:
విశాఖపట్నం జిల్లా, చినగంట్యాడ గ్రామపంచాయితీ, చినగంట్యాడ గ్రామం తాలూకు సర్వే నెం. 180-7 రులో భాగమైనటువంటి 550 చ..గ..లు విస్తీర్ణం గలిగిన ఖాళీ నివేశన స్థలమును శ్రీ సంద్రాన పైడితల్లి వగైరాల వద్ద నుండి తే. 04-06-1988 దీ గల 1వ పుస్తకం, దస్తావేజు నెం. 3887/1988 రుగా విశాఖపట్నం జాయింటు సబురిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన క్రయదస్తావేజు మూలంగా క్రయంపొందియున్నారు.

సదరు స్థలమునకు హద్దులు:
తూర్పు : రాజన్న సన్యాసి గారి ఇంటి స్థలము
దక్షిణం : మా తాలూకు స్థలము.
పడమర : మీ తాలూకు స్థలము మరియు సన్యాసి గారి తాలూకు స్థలం.
ఉత్తరం : కరణం సన్యాసి ఇళ్ళు మరియు స్థలము.

2వ అయిటమ్ ఆస్తి:
విశాఖపట్నం జిల్లా, చినగంట్యాడ గ్రామపంచాయితీ, చినగంట్యాడ గ్రామం తాలూకు సర్వే నెం. 180-7 రులో భాగమైనటువంటి 600 చ..గ..లు విస్తీర్ణం గలిగిన ఖాళీ నివేశన స్థలమును శ్రీ సంద్రాన పైడితల్లి వగైరాల వద్ద నుండి తే. 04-11-1986 దీ గల 1వ పుస్తకం, దస్తావేజు నెం. 8325/1986 రుగా విశాఖపట్నం జాయింటు సబు రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన క్రయదస్తావేజు మూలంగా క్రయం పొందియున్నారు.

సదరు స్థలమునకు హద్దులు:
తూర్పు : మా తాలూకా స్థలం
దక్షిణం : తీగెల సూర్యమణి గారి ఖాళీ స్థలము.
పడమర : కర్రి తాత గారి తాలూకు స్థలము.
ఉత్తరం: కరణం పరదేశి గారి తాలూకు స్థలము.

సదరు పైన ఉదహరించిన రెండు అయిటమ్ ఆస్తుల తాలూకు అనగా తే. 04-06-1988 దీ గల 1వ పుస్తకం, దస్తావేజు నెం. 3887/1988 రు మరియు తే. 04-11-1986 ది గల 1వ పుస్తకం, దస్తావేజు నెం. 8325/1986 రు గలిగిన రెండు దస్తావేజులను తే. 04-05-2024 దీన కొత్తవలస కే.కోటపాడు రోడ్డు నందు గల పాత యింటి నుండి ఖాళీ చేయు సమయంలో పోగొట్టుకొనియున్నారు. సదరు పోగొట్టుకున్న దస్తావేజు నిమిత్తం తే. 29.04.2024న కంప్లైంటును దాఖలు చేసియున్నారు.

కావున సదరు రెండు దస్తావేజులు ఎవ్వరికైననూ దొరికిననూ, సదరాస్థిపై నేటి వరకూ ఎవ్వరికైననూ క్లైములు, లీగల్ డిస్ప్యూట్లు, కోర్టు కేసులు, కోర్టు అటాచ్మెంట్లు, ఛార్జీలు, తనఖాలు, క్రయములు, క్రయరోణీలు వగైరా ఎట్టి అన్యాక్రాంతములు యున్ననూ మరియు ఎవ్వరికైననూ అభ్యంతరములు ఎవ్వరికైననూ యున్న యెడల ఏడు దినముల (7) లోగా తెలియపరచవలసినదిగా కోరుచున్నాము.

SAGAR MANDA, ADVOCATE
DOOR NO. 49-34-12/2, FIRST FLOOR, OPP. SUB-REGISTRAR'S OFFICE, AKKAYYAPALEM, VISAKHAPATNAM - 530 016, Ph: 92994 52612

## ముగిసిన మలేసియా పర్యటన



**విశాఖపట్నం, మే 20 మేజర్‌న్యూస్:** ఈ నెల 17 నుండి 21 వరకు మలేసియా రాజధాని కౌలాలంపూర్ లో మను జ్యోతి ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో మరియు మలేషియా తెలుగు అసోసియేషన్ సంస్థ సహకారం తో ప్రపంచ శాంతి సమావేశం జరిగింది సుమారు ఐదు రోజులు పాటు జరిగిన ఈ సమావేశం లో సుమారు 350 మంది పాల్గొన్నారు 21 న మంగళ వారం తో ముగిశాయి. ఈ సమావేశం లో నగర వాసి ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మొనీ చైర్మన్ హోదాలో నర వ ప్రకాశ రావు పాల్గొన్నారు ప్రపంచ శాంతి స్వచ్ఛంద సంస్థ ల పాత్ర అనే అంశంపై పేపర్ సమర్పించి సమావేశం లో మాట్లాడారు .. ఈ సందర్భంగా నర వ ప్రకాశ రావు ను నిర్వాహకులు సత్కరించారు . నర వ ప్రకాశ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నర వ ప్రకాశ రావు మలేసియా తెలుగు అసోసియేషన్ సంస్థ సభ్యుల ల తో .ప్రత్యేక సమావేశం లో కూడా పాల్గొని ప్రసంగించారు.

## వైఎస్సార్ ఈఎఫ్ వినతి పై స్పందించిన కమిషన్

**విశాఖపట్నం, మే 20 మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో జరిగిన ప్రమాదంలో మరణించిన ఉద్యోగి అంత్యక్రియల్లో పాల్గొన్నక పోవడంపై సంస్థ కమిషన్ గారికి వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేతలు తెలిపారు. ఈ వినాటిపై కమిషన్ ద్వారక తిరుమల రావు స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీన విశాఖపట్నం నుండి విజయవాడ అమరావతి ఏ.సి సర్వీస్ డ్రైవర్ గా టి.ఎస్.రావు విధులు నిర్వహింస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి దగ్గర జరిగిన ప్రమాదంలో దాదాపు 40 మంది ప్రయాణికులను కాపాడి అయిన మరణించడం జరిగింది. అయితే టి.ఎస్.రావు అంత్యక్రియల్లో డిపో మేనేజర్ గారు కానీ, డిపో అధికారులు గాని పాల్గొన్న లేదు. కేవలం రాజమండ్రి ప్రభుత్వ హాస్పిటల్ లో జరిగిన పోస్ట్ మోటన్ వరకు వుంది అక్కడనుండి డిపో మేనేజర్ వెళ్లిపోయారు. ఉద్యోగి కుటుంబ సభ్యులు మోనోభావాలు మేరకు కమిషనర్ గారికి తెలియచేయడం జరిగిందన్నారు. దీనిపై స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కమిషనర్ను కలిసిన వారిలో ఫెడరేషన్ నేతలు సి.బి.ఎస్ రెడ్డి, జి.వి.రావు తదితరులు పాల్గొన్నారు

## 76 ఏళ్ళ వృద్ధుడికి రోబోటిక్ ద్వారా అధునాతన శస్త్రచికిత్స...



విశాఖపట్నం, మేజర్ న్యూస్: 76 ఏళ్ళ సుబ్రహ్మణ్యం తరచూ కామెర్లు రావడంతో మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నంలోని మెడికవర్ హాస్పిటల్స్ కి వచ్చారు. వైద్యులు అతనికి తగిన పరీక్షలు నిర్వహించిన తర్వాత తనకి ప్యాంక్రియాటిక్ (క్లోమ గ్రంధి) వద్ద కణితి కారణంగా తరచూ కామెర్లు వస్తున్నాయి అని గుర్తించడం జరిగింది. సాధారణంగా ఇటువంటివాటికి శస్త్రచికిత్స చేస్తారు. కానీ అతని వయసు రీత్యా వారికీ రోబోటిక్ సర్జరీ యొక్క వినూత్న ప్రత్యామ్నాయాన్ని ప్రతిపాదించారు. ఇది చాలా ఖచ్చితత్వంతో మరియు మెరుగైన ఫలితాలు అందిస్తుంది. సవాళ్ళను, అధునాతన రోబోటిక్స్ శస్త్రచికిత్సను సమర్థవంతంగా నిర్వహించి కణితిని తొలగించడం జరిగింది. రోగి తన రోజువారీ కార్యకలాపాలను 3వ రోజు నుండి తిరిగి ప్రారంభించడం జరిగింది. శస్త్రచికిత్స అనంతరం శస్త్రచికిత్స గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ బి బి దాస్ మాట్లాడుతూ సాంప్రదాయకంగా ఇటువంటి వాటికి చికిత్స చేయాలంటే ఓపెన్ సర్జరీ (పెద్ద కోత తో) నిర్వహించాలనీ పొత్తికడుపును తెరిచి శస్త్రచికిత్స చేయాలని, దీనివల్ల చాలా రక్తం పోవడం వల్ల పేషెంట్ ఎక్కువ రోజులు హాస్పిటల్ లో ఉండవలసి వస్తుందనీ. కోలుకోవడానికి కూడా ఎక్కువ సమయం (నెలలు) పడుతుందనీ అన్నారు. ఈ రకమైన సంక్లిష్ట సర్జరీలు ఉన్న రోగులకు, సాంప్రదాయ శస్త్రచికిత్స కంటే రోబోటిక్స్‌తో మంచి ఫలితాలను అందిస్తాయని. ఈ విధానం శారీరక గాయాన్ని తగ్గించడమే కాకుండా రికవరీ ప్రక్రియను వేగవంతం చేస్తుందనీ తెలిపారు. రోగులు వారి రోజువారి కార్యక్రమాలను తిరిగి త్వరగా ప్రారంభించేందుకు వీలు కల్పిస్తుందనీ అధునాతన సాంకేతిక కీ హెూల్ రోబోటిక్స్ సర్జరీస్ తో మరియు అనుభజ్ఞులైన డాక్టర్స్ తోనే ఇటువంటివి సాధ్యం అని అన్నారు. వైద్యులకు మరియు ఆసుపత్రి సిబ్బందికి రోగి మరయు వారి బంధువులు ధన్యవాదములు తెలిపారు.

## గిజబ గ్రామంలో సమస్యలు పరిష్కరించాలి



గరుగుబిల్లి, మే 21, మేజర్ న్యూస్: గిజబ నిర్వాసిత గ్రామములోని సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చర్యలు శూన్యమని గ్రామపంచాయతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల శంకర్రావులు పేర్కొన్నారు. గ్రామంలోని సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయమును ఇప్పటికే తెలియజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రంకు పక్కా భవన నిర్మాణ పనులు ప్రారంభించి దాదాపు 5 సంవత్సరాల పైబడుతున్నప్పటికీ నేటికీ భవననిర్మాణ పనులు పూర్తి కాలేదని అయినప్పటికీ పట్టించుకునే అధికారులు కరువయ్యారని సర్పంచ్ భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ శంకర్రావులు తెలిపారు. గ్రామమంలో చాలా కాలంగా వివిధ అభివృద్ధి పనులు అపరిష్కృతంగా ఉన్నాయని, వీటిని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ చర్యలు శూన్యమన్నారు. గ్రామంలో పూర్తిస్థాయిలో త్రాగునీరు సరఫరా చేసేందుకు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయిలను మంజూరు చేశారని అయితే ఈమంజూరు చేసిన నిధులుతో కొన్ని వీధుల్లో మాత్రమే కొళాయిలను ఏర్పాటు చేసేందుకు నిధులు సరిపోయాయ న్నారు. మిగిలిన వీధుల్లో కొళాయిలను ఏర్పాటు చేసేందుకు నేటికి నిధులు మంజూరు చేయలేదని పేర్కొన్నారు. అదేవిధంగా ఏర్పాటుచేసిన ఇంటింటి కొళాయిల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలంటే అదనంగా బోరుబావిని ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు. అదేవిధంగా నిర్వాసితుల కాలనీ ఏర్పాటు చేసిన సమయంలో ఇరువైపులా పక్కా కాలువలు నిర్మాణం చేపట్టడంతో పాటు కాలువలపై ఏర్పాటు చేసిన పలకలు పాడవడంతో నిధులు మంజూరి చేయాలని పలుమార్లు కోరినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని సర్పంచ్ భాగ్యలక్ష్మి తెలిపారు. కొళాయిల ద్వారా త్రాగునీటి సరఫరాను ప్రారంభించిన రెండు రోజులకే నిలిచి పోవడం తో ప్రస్తుతం ప్రజలు త్రాగునీటి కి తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని చెప్పారు. అయినప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలులేవని పేర్కొన్నారు. గ్రామంలో తిష్ట వేసిన సమస్యలు పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు

# శాంతి భద్రతలకు విఘాతాం కలిగించదు

### డి.ఎస్.పి కృష్ణారావు

**పాలకొండ, మే 21, మేజర్‌న్యూస్:** డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేపట్టరాదని పాలకొండ డిఎస్పి జీవి కృష్ణారావు తెలిపారు. మంగళవారం పాలకొండ పోలీస్ సబ్ డివిజన్ లోని పాలకొండ, వీరఘట్టం, సీతంపేట, భామిని, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి మరియు హెచ్చరిక ఒక్క ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈనెల 13వ తారీఖున జరిగిన ఎలక్షన్లలో చెదురు ముదురు సంఘటన లు మినహాయించి ఈ ఎలక్షన్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ప్రజలందరికీ పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృశ్య అన్ని గ్రామాల్లో సి ఆర్ పి సి 144 సెక్షన్ ఇంకా అమలులో ఉన్నందున నలుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుంపులుగా తిరగగా రాదు మరియు కౌంటింగ్ జరిగేవరకు మరియు జరిగిన తర్వాత కూడా ప్రజలంతా సహకరించి, సమన్వయం పాటించి ఏ విధమైన గొడవలకు వెళ్ళరాదని శాంతియుతంగా ఉండాలని కోరారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యల కు పాల్పడడం, వెనుక నుండి రెచ్చగొట్టే



పనులు చేసిన కప్పింపు చర్యలకు పాల్పడిన తీవ్రమైన పరిణామాలు ఉంటాయన్నారు . ఇప్పటికే అటువంటి వ్యక్తుల యొక్క వివరాలు సేకరించడం జరిగిందని , నాయకులు వారి వారి అభిమానులకు జాగ్రత్తగా ఉండమని సూచించవలసిందిగా కోరారు . అసాంఘిక శక్తులను ఉపేక్షించేది లేదు. బాణాసంచా అక్రమంగా నిల్వచేయడయం గాని, తయయారు చేయడం గాని చేయరాదు, అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి. పెట్రోల్ బంకుల్లోనూ, గ్రామాల్లో ఉన్న బడ్డీ కోట్ల యందు పాన్ షాపులు యందు, లూజు పెట్రోల్ అమ్మటం అక్కడక్కడ పెట్రోల్ విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించడం జరిగింది. వారిపై కూడా కేసులు నమోదు చేస్తాం అదేవిదముగా గ్రామాలల్లో అనుమానస్పద వ్యక్తులు మరియ గ్రామానికి సంబంధం లేని కొత్త వ్యక్తులు ఎవరైనా కొత్తగా గ్రామాలల్లో సంచరించినట్లయితే అటువంటి వ్యక్తుల వివరాలు పోలీస్ వారికీ తెలియజేయలన్నారు . గ్రామాల్లో జరుపుకొనే ఎటువంటి ఉత్సవాలకు స్టేజి, మైక్ మరియు డాన్స్ బేబీ డాన్స్ వంటి ప్రోగ్రాములకు ఎటువంటి అనుమతి లేదు. కావున ప్రజలందరూ నిబంధనలకు లోబడి గ్రామ ఉత్సవాలు, ఇతర కార్యక్రమాలు జరుపుకొని గ్రామ శాంతిబద్రతలను కాపాడడంలో భాగస్వాములు కావాల్సిందిగా పోలీస్ లు కోరారు. కాబట్టి ప్రజలంతా పోలీసువారి కి సహకరించి ఏ విధమైన గొడవలు కి వెళ్ళకుండా శాంతిభద్రతలకు సహకరిస్తారని ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తి అయ్యేలా మీ వంతు కృషి చేస్తారని కోరుకుంటున్నాం అని అన్నారు. ఈయన తో పాటు సిఐ చంద్రిమౌళి, ఎస్సై ప్రశాంత్ కుమార్ వున్నారు.

# 24 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

### హాజరుకానున్న 23,668 మంది విద్యార్థులు

### జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు

శ్రీకాకుళం, మే 21మేజర్ న్యూస్ : జిల్లావ్యాప్తంగా ఈ నెల 24 నుండి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు మాట్లాడుతూ జిల్లాలో మే 24 నుండి జూన్ 1వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత మార్చి మాసంలో జరిగిన ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగడం ముదావహమని, ఇందుకు సహకరించిన అధికారులు, సిబ్బందిని రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు అభినందించారు. అదేస్ఫూర్తితో సప్లిమెంటరీ పరీక్షలు కూడా సజావుగా జరిగేలా సహకరించాలని అధికారులను కోరారు. మే 24 నుండి జూన్ 1వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షల నిర్వహణ కోసం 51 కేంద్రాలను ఎంపికచేసినట్లు అధికారులు తెలిపారన్నారు. ఈ పరీక్షలకు జనరల్ మరియు ఒకేషనల్ కలిపి 23,668 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు వివరించారు. ఉదయం 9.00గం.ల నుండి మధ్యాహ్నం 12.00గం.ల వరకు తిరిగి మధ్యాహ్నం 02.30గం.ల నుండి సాయంత్రం 05.30ల వరకు పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. మార్చి మాసంలో జరిగిన ఇంటర్ పరీక్షలు ఉదయం వేళ మాత్రమే జరిగాయని, అయితే ఇపుడు రెండు షిఫ్టులలో పరీక్షలు జరుగుతున్నందుని, వేసవి దృష్ట్యా విద్యార్థులకు



ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, ఇతర సదుపాయాలు ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు సూచించారు. పోలీసు బందోబస్తుతో పాటు ప్రతి పరీక్షా కేంద్రంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ పారా మెడికల్ సిబ్బందితో పాటు అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో విద్యార్థులు చేరుకునేలా ఆర్.టి.సి బస్సులను ఏర్పాటుచేయాలని, పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ కొనసాగేలా ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు ఆదేశించారు. జవాబు పత్రాలు సకాలంలో స్వీకరించేలా తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రాంతీయ తనిఖీ అధికారి దుర్గారావు, జిల్లా ఒకేషనల్ విద్యాశాఖాధికారి, పరీక్షల ప్రత్యేక అధికారి కె.ప్రకాష్ రావు,డిఇసి బి.శ్యాంసుందర్, కె.తవిటి నాయుడు, జి.సింహాచలం, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె చెన్నకేశవ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర రావు, అలీఖాన్ పోలీస్, ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్., ఆర్.టి.సి., వైద్య ఆరోగ్యం, తపాల శాఖలకు చెందిన అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 772 మహిళా సంఘాలకు 4 విడత అసరాకింద రూ.16.74 కోట్లు మహిళా సంఘాల అకౌంట్ల లో జమ

వంగర మే 21 మేజర్ న్యూస్ :వంగర మండలంలోని అర్హులైన 772 ఎస్ హెచ్ జి గ్రూపులకు (మహిళాసంఘాలకు) సంబంధించిన ఆసరా నిధులు ఆయా సంఘాల్లో రూ.16,74,22,848కోట్ల (16.74 కోట్ల)రూపాయలు ప్రభుత్వం జమ చేసింది. ఈమేరకు సంబంతఅధికారి వివరించారు. మండలంలోగల 29 గ్రామ పంచాయతీలలో నున్నటువంటి772 గ్రూపుల్లో గల8306 మంది మహిళలకు ఆసరా నిధులను మహిళా గ్రూపుల్లో జమ చేశారు. అరసాడ 2 లో గల 31 మహిళా సంఘాల్లో గల 330మంది గ్రూపుల సభ్యులకు రూ.73.52 లక్షలు,అరసాడలో 42 గ్రూపుల్లో గల 388మంది మహిళలకురూ. 89లక్షలు,బంగారువలస గ్రామంలో గల 30 ఎస్ హెచ్ జి గ్రూపులలో గల 369 మంది సభ్యులకు 55.97 లక్షలు,బాగింపేట లో 28 మహిళా సంఘాలలో గల 301 సభ్యులకు రూ.65.46లక్షలు వరకూ మహిళా గ్రూపుల్లో జామచేశారు. దేవకివాడలో25 ఎస్.హెచ్ జి గ్రూపుల్లో గల 290 మంది మహిళలకు రూ.52.47.లక్షలు,గీతనాపల్లి గ్రామంలో 13 సంఘాల్లో గల 162 మంది మహిళలకు రూ. 20.58లక్షలు, జెకె గుమ్మడ గ్రామ పరిధిలో ఉన్నటువంటి 22 ఎస్.హెచ్‌జీ సంఘాలలో గల236 మంది మహిళలకు రూ.88.23 లక్షలు,కొండ చాకరా పల్లి గ్రామంలో ఉన్నటువంటి 34 మహిళా సంఘాల్లో ఉన్నటువంటి 342 మంది మహిళలకు రూ. 57.96లక్షలు, కింజంగి గ్రామంలో29 మహిళా సంఘాల్లో ఉన్న 347 మందికి రూ.58.97 లక్షలు సంఘాల అకౌంట్లోవేశారు. కె.కొత్తవలసలో22 గ్రూపులోగల 250 మంది గ్రూపు సభ్యులకి రూ.35.31 లక్షలు,కోనంగిపాడు లో 45 గ్రూపులకు సంబంధించి 502 మంది మహిళలకు రూ.83.88లక్షలు,కొప్పరలో 21 గ్రూపుల్లో నున్నటువంటి233 మహిళలకురూ. 43.39లక్షలు, కొట్టిశ లో 10 సంఘాల్లోగల 105 మంది సంఘ సభ్యులకి రూ.17.57 లక్షలు,మద్దివలసలో నున్నటువంటి 14సంఘాల్లో గల 158మంది గ్రూపు సభ్యులకు రూ.32.09 లక్షలు జామచేశారు. అదే విదంగా మద్దువలసలో 19 మహిళా గ్రూపుల్లో నున్నటువంటి 132 మందిసభ్యులకిరూ.

36.20 లక్షలు,మగ్గూరురెండు గ్రామాల్లో నున్నటువంటి 25 మహిళా సంఘాల్లో259 మంది గ్రూపుసభ్యులకు రూ. 56.16.లక్షలు,మరువాడ గ్రామంలోఉన్న36 సంఘాల్లో435 మంది సభ్యులకురూ.64.82 లక్షలు, ఎం.సీతారాంపురంలో21 గ్రూపుల్లో గల217 మందికి రూ.28.18.లక్షలుజమయ్యాయి. అంతే కాకుండా నీలయ్యవలసలో30 మహిళా గ్రూపుల్లో నున్నటువంటి331 మంది గ్రూపు సభ్యులకు రూ.67.55 లక్షలు,పటువర్ధనంలో19గ్రూపుల్లో ఉన్నటువంటి 196 మంది సభ్యులకి రూ. 32.97 లక్షలు,రాజులగుమ్మడ కు సంబంధించి 39గ్రూపుల్లో 405మహిళలకురూ.1.36 కోట్లు, రుషింగి లో15 గ్రూపులలో ఉన్న155 మందికి రూ.30.16 లక్షలు,సంగాం గ్రామంలో గల 32 సంఘాల్లో ఉన్నటువంటి 329 మందిసభ్యులకురూ.67.91లక్షలు సంఘాలఅకౌంట్లో జమ చేశారు. అదేవిధంగా శివ్వాం లో 34 సంఘాల్లో ఉన్న 368 మంది సభ్యులకు రూ.67.91 లక్షలు,శ్రీహరిపురంలో గల 19 మహిళా సంఘాల్లో ఉన్న 178 మంది సభ్యులకి రూ.30.52 లక్షలు,తలగాం గ్రామానికి చెందిన32 మహిళా గ్రూపుల్లో గల 369 మందికిరూ.59.61లక్షలు,మండల కేంద్రం వంగర మహిళా స్వయం శక్తి సంఘాలు 40లో434 మహిళా గ్రూపు సభ్యులకి రూ.79.44 లక్షలు,ఓనెఅగ్ర హారం గ్రామంలో ఉన్న 16 గ్రూపుల్లో138 మంది మహిళా సంఘాల సభ్యులకు రూ.31.63 లక్షలు,వీవీ అర్‌పేట గ్రామంలో ఉన్న 29 ఎస్ హెచ్‌జీ గ్రూపుల్లో ఉన్నటువంటి సభ్యులకు రూ.1.09.కోట్ల రూపాయలు ప్రభుత్వం ఆసరా నిధులు మహిళా సంఘాల గ్రూపుల్లోవేసి నట్లు ఏపి ఎం మీసాల చక్రపాణివెల్లడించారు

# ఎలుగుల బాధితుడికి పరిహారం చెల్లించాలని డిమాండ్

అరకులోయ, మే20,మేజర్ న్యూస్: ఎలుగుబంట్ల దాడిలో గాయపడిన బాధిత గిరిజనుడికి నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు. ఎలుగుబంట్ల దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలైన గిరిజనుడు జనం రాందాస్ కు ఆయన సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుటుంబంలో పెద్దదిక్కుగా ఉన్న జనం రాందాస్ అనే గిరిజనుడు గాయాలతో చికిత్స కోసం ఆసుపత్రిలో చేరడం వల్ల కుటుంబ సభ్యులు దిక్కు తోచని స్థితిలో పడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలుగుబంట్ల దాడిలో తీవ్రంగా గాయపడిన గిరిజన బాధితుడు కోలుకోవడానికి నెలరోజులు పట్టవచ్చునేమోనని వైద్యులు చెబుతున్నారని, ఈ మేరకు బాధిత గిరిజనుడి కుటుంబ సభ్యులు ఆకలితో అలమటించకుండా ఉండేందుకుగాను ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అడవికి మేకలను మేతకు తీసుకువెళ్లిన గిరిజనుడిపై ఆకస్మాత్తుగా రెండు ఎలుగుబంట్లు దాడి చేసి ఆదివారం తీవ్రంగా గాయపరిచాయని ఆయన తెలిపారు. మండలములోని లోతేరు పంచాయతీకి చెందిన శిరోష్ గుడ శివారు గ్రామ వాస్తవ్యుడైన జనంరాందాస్ మరో గిరిజనుడు రాజుతో కలిసి స్వగ్రామానికి ఆనుకుని ఉన్న కొండపై మేకలను మేత కోసం తీసుకుపోయారన్నారు. ఆ సమయంలో వెనుక వైపు నుంచి రెండు ఎలుగుబంట్లు దాడి చేయడానికి యత్నించగా, వాటి బారి నుంచి రాజు అనే గిరిజనుడు తప్పించుకుని పరారయ్యాడని దీంతో రాందాస్ పై రెండు ఎలుగుబంట్లు ఒక్కసారిగా మీద పడి దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఆయన చెప్పారు. వన్య క్రూర మృగాల దాడిలో తీవ్రంగా గాయపడిన గిరిజన బాధితుడికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాల్సిన అవసరం పాలకులు, అధికారులపై ఉందని పొద్దు బాలదేవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కె. మగ్గన్న, తదితరులు పాల్గొన్నారు

# మట్టి బొమ్మల తయారీ పై శిక్షణ

**పాలకొండ,మే 21, మేజర్‌న్యూస్:** స్థానిక శాఖా గ్రంథాలయం లో వేసవి శిబిరం ఆరవ రోజు లో భాగంగా డ్రాయింగ్ మాస్టర్ జి.మురళి పిల్లలకు మట్టితో బొమ్మలు తయారు చేయడం నేర్పించారు. పర్యావరణం మరియు నీరు కలుషితం అవ్వడానికి ముఖ్య కారణం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన బొమ్మలు వీటిని వాడటం వలన పర్యావణవేత్తలు చెప్పిన మాటలు మానవ మనుగడ, జలచరాలు,మరియు ప్రాణులు ఈ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన బొమ్మలకు వాడటం వలన వాటి వాడటం ద్వారా కలుగు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మనం మట్టితో చేసిన బొమ్మలు తయారుచేసి వాడటం వలన కొన్ని తరాలు జీవించడానికి అవుతుంది. . ఇందులో పిల్లలు చాలా మంది పిల్లలు పాల్గొన్నారు. ఇంఛార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో యువకుడు మృతికి సంబంధించి కేసు నమోదు

రావికమతం మే 21 మేజర్ న్యూస్ : కరెంట్ షాక్ గురై యువకుడు మరణించిన కేసుకు సంబంధించి మేడివాడ గ్రామానికి చెందిన జి.నాయుడు పై కేసు నమోదు చేశామని రావికమతం ఎస్సై ధనుంజయ నాయుడు తెలిపారు. ఈనెల 14న మేడివాడ శివారు అప్పలమ్మపాలెం గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న శనివాడ సంతోష్ కు ఇదే పంచాయతీ బాదనపాడు గ్రామానికి విద్యుత్ సరఫరా లేదని దీనిని పునరుద్దించాలని మేడివాడ గ్రామానికి చెందిన నాయుడు పని పురమాయించాడు. విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని భరోసా ఇచ్చిన తర్వాత సంతోష్ సరఫరా పునరుద్ధరణకు విద్యుత్ స్తంభం ఎక్కి షాక్ కు గురయ్యారు. కింద పడిపోయిన సంతోష్ ను సంఘటన స్థలానికి దగ్గరలో పనిచేస్తున్న పిల్లనిచ్చిన మామ గుర్తించి వైద్య సహాయానికి కేజీహెచ్ కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి సంతోష్ మరణించారు. దీనికి సంబంధించి సంతోష్ తల్లి చిన్నమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ నిలిపివేసనని నిర్లక్ష్యంగా వ్యవహరించి సంతోష్ మరణానికి కారణమైన నాయుడు పై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిరస్మరణీయుడు



అరకులోయ, మే21, మేజర్ న్యూస్:మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ చిరస్మరణీయుడని జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి విభాగం రాష్ట్ర చైర్ పర్సన్ పాచిపెంట. శాంతకుమారి పేర్కొన్నారు. మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాజీ ప్రధాని ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆదివాసి విభాగం రాష్ట్ర చైర్ పర్సన్ పాచిపెంట. శాంతకుమారి మాట్లాడుతూ పిన్న వయస్సులో దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశానికి రాజీవ్ గాంధీ ఎనలేని సేవ చేశారన్నారు. భారతదేశాన్ని అనేక రంగాల్లో రాజీవ్ గాంధీ అభివృద్ధి చేశారని, ఈ నేపథ్యంలో రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు యువత కృషిచేసి ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పాచిపెంట. శాంతకుమారి విజ్ఞప్తి చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమేశ్వర రావు, పాంగి.గంగాధర్, పాచిపెంట.చిన్నస్వామి, రఘురాం, మిత్రుల, రూడి.మత్స్యరాజు,తడబారికి. భీమరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యుడిపై విచారణ



గొలుగొండ **మే 21, మేజర్‌న్యూస్:** వైద్య సేవలు అందిస్తూ ఒక వ్యక్తి మృతికి కారణమైన కృష్ణదేవిపేట ఆర్ఎంపి వైద్యుడు రామరాజుపై జిల్లా ఆరోగ్యశాఖ ప్రత్యేకాధికారి ప్రశాంతి మంగళవారం విచారణ చేపట్టారు. జిల్లా కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్ఒ హేమంత్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు. దీనిలో భాగంగా ముందుగా కృష్ణదేవిపేట ఆర్ఎంపి వైద్యులు రామదాసును తన బృందంతో వెళ్లి విచారించారు. సత్యనారాయణ మృతి పట్ల ఆమె అతని వద్ద నుంచి వివరాలు సేకరించారు. విచారణ చేసి అంశాలను నివేదిక రూపంలో డిఎంఅండ్‌హెచ్ఒ, జిల్లా కలెక్టర్‌కు అందిస్తామన్నారు. వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ పిహెచ్‌సి వైద్యాధికారి శ్యామ్ కుమార్, కేడిపేట పిహెచ్‌సి వైద్యాధికారి హరిప్రవీణ్, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి



మాకవరపాలెం మే 21, మేజర్‌న్యూస్:అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. మండలంలోని సుభద్రయ్య పాలెం గ్రామానికి చెందిన అత్తుమూరి గంగరాజు(53) తాళ్లపాలెం వద్ద ఉన్న ఓ సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఈ నెల 16 నుంచి ఆయన అదృశ్యమయ్యారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నేపధ్యంలో సోమవారం పిపి.అగ్రహారం సమీపంలోని సరుగుడు తోటలో గంగరాజు మృతదేహం లభ్యమైంది. దీంతో అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## గ్రంథాలయంలో ఆటల పోటీలు.




డుంబ్రిగుడ మే 21 మేజర్ న్యూస్‌బీ- వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మండలంలోని స్థానిక జిల్లా శాఖ గ్రంధాలయంలో విద్యార్థులకు, చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం చిన్నారులకు యోగ పోటీలను నిర్వహించారు ఈ పోటీల్లో సుమారు 20 మంది చిన్నారులు పాల్గొన్నారు గ్రంధాలయ శాఖ అధికారిని ఎస్ సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు యోగా, వ్యాయామం తో పాటు ఆటలు కూడా ఆడుతుండాలన్నారు. దీనివల్ల శారీరక దృఢత్వం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై శ్రీనివాసుడు...

- మూడవరోజు బ్రహ్మోత్సవాలలో స్వామివారికి విశేష పూజలు.



నరసన్నపేట మే 21 (మేజర్ న్యూస్): నరసన్నపేట పట్టణంలో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వైభవోపేతముగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు మూడవరోజు అశ్వవాహనంపై శ్రీనివాసుని ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దారి పొడవునా మహిళలు దీప ధూపాలతో స్వాగతాలు పలుకుతూ గోవింద నామస్మరణతో మారుమోగించారు. విశేషాలంకరణలతో ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణం తో పాటు స్వామి వారి ఊరేగింపు నిర్వహించే ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి.

## ఘనంగా శ్రీ గోదావరి పోలమ్మ తల్లి ఉత్సవాలు.



సంతబొమ్మాళి, మే 21, (మేజర్ న్యూస్): మండల కేంద్రం సంతబొమ్మాళి లో వెలసిన శ్రీ గోదావరి పోలమ్మ తల్లి వారాల పండుగ మంగళవారం ఘనంగా జరిగింది.ప్రతి ఏటా గ్రామస్తులంతా ఐక్యంగా ఈ అమ్మవారి ఉత్సవాలు కన్నులు పండుగగా నిర్వహిస్తుంటారు. మధ్యాహ్నం 2గంటలకు అమ్మవారు పుర వీధులలో డప్పులు, తప్పెటగుళ్ళు, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు ప్రారంభమై సాయంత్రం 7గంటలకు ఆలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఊరేగింపు లో అమ్మవారు వెంట చిన్న పెద్ద తారతమ్యం లేకుండా గ్రామస్తులు అంతా సంఘటింగా తరలి వెళ్లడం విశేషం. ఇలా ఊరేగింపు అనంతరం గోదావరి పోలమ్మ ఆలయం వద్ద ముర్రటాల తో అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఎటువంటి అల్లర్లు జరగకుండా సంతబొమ్మాళి పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ పెద్దలు యువకులు, మహిళలు ఎక్కువ మంది పాల్గొన్నారు.

## చిన్నారి మోక్షశ్రీ కి స్పందన ఆర్థిక సాయం



సంతబొమ్మాళి, మే 21, (మేజర్ న్యూస్):బ్లడ్ కాన్సర్ తో బాధపడుతున్న చిన్నారి మోక్షశ్రీ కుటుంబానికి బడే కుప్పన్న పేట కేంద్రం గా పనిచేస్తున్న స్పందన ఫౌండేషన్ మంగళవారం 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించింది. సారవకోట మండలం, బురుజువాడ గ్రామానికి చెందిన గొర్లె లక్ష్మీనారాయణ చిన్న కూతురు మోక్ష శ్రీ (2సం) గత నెలలు గా బ్లడ్ క్యాన్సర్ తో బాధ పడుతుంది. అనకాపల్లి జిల్లా కేంద్రం లోని అగనంపూడి లోని హోమీ బాబా కేన్సర్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. వైద్యము చేపించుకునే క్రమంలో తొమ్మిది నెలలు నిరంతర వైద్య కొనసాగింపు నిమిత్తం చికిత్సా కేంద్రం సమీపం లోనే కుటుంబం మొత్తం వుండాల్సి వచ్చింది. చిన్న చిన్న పనులు చేసి కుటుంబం నెట్టుకొస్తున్న తన పాపకు వైద్యం నిమిత్తం సహాయం కోరగా స్పందన సైన్యం వెళ్లి ?10000 ఆర్థిక సాయం అందించింది. కార్యక్రమము లో ఫల్గుణ రెడ్డి, చందు పాల్గొన్నారు. ప్రాంతం ఏదైనా సాయం కోరిన వారికి తక్షణ సాయం అందించడం లోనే తమకు సంతృప్తి ఉందని స్పందన అధ్యక్ష,ఉపాధ్యక్షులు షణ్ముఖరావు, భూషణ్ రెడ్డిలు తెలియజేశారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి తమ పాప ప్రాణాలు నిలబెట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఇసుక తవ్వకాలు జరప రాదు



మేజర్ న్యూస్ మే 21::నెల్లిమర్ల, నదుల్లో అనుమతి లేకుండా ఇసుక తవ్వకాలు జరప రాదని మైనింగ్ విజిలెన్స్ ఏ డి బి. విజయ లక్ష్మీ తెలిపారు. సోమ వారం ఆమె స్థానిక రామ తీర్ధం జంక్షన్ చంపావతి నదిలో ఇసుక తవ్వకాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మైనింగ్ విజిలెన్స్ ఏడి బొబ్బాది విజయ లక్ష్మీ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు నదుల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరపరాదని తెలిపారు. ముఖ్యంగా నదుల్లో ఇసుక అక్రమంగా తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి సమస్య ఏర్పడుతుందన్నారు. అంతే కాకుండాఇసుక తవ్వకాల వల్ల త్రాగునీటి పథకాలకు ముప్పు ఏర్పడుతుందని, గుంతలు ఏర్పడి మనుషులు, జంతు జాలం చనిపోయే ప్రమాదం ఉందన్నారు.కాబట్టి నదుల్లో అనుమతి లేకుండా ఇసుక తవ్వకాలు జరపరాదని నిభందనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పరిశీలనలోమైనింగ్, ఎస్ ఈ బి బృందం పాల్గొన్నారు.

## వేసవి దుక్కులకు ఇదే సరైన సమయం

రావికమతం మే 21 మేజర్ న్యూస్ : వేసవి దుక్కులకు ఇది సరైన సమయమని మండల వ్యవసాయ అధికారిణి రూప తెలిపారు. మంగళవారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ. ప్రస్తుతం అడపాదడపా వర్షాలు కురుస్తున్నందున ఖరీఫ్ సీజనకు రైతులు సన్నద్ధం కావాలని తెలిపారు. దీనిలో భాగంగా పంట భూములను దుక్కులు దున్నిన యెడల పంటలకు కీడు చేసే నిద్రవస్తా లో ఉన్న క్రిమి కీటకాలు భూమి పైకి వచ్చే ఎండ తీవ్రతకు చనిపోతాయన్నారు. దుక్కులు దున్నిన వెంటనే పచ్చిరొట్ట విత్తనాలు దుక్కుల్లో వేయాలని వివరించారు. పచ్చిరొట్ట ఎరువులు అయినా జీలుగు జనుము మొక్కలు ఏపుగా ఎదిగి ఖరీఫ్ దమ్ములు సమయానికి ఎరువులుగా ఉపయోగపడతాయన్నారు. ఈ మొక్కలను దమ్ములో కలియ దున్నాలని చెప్పారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారిణి తెలిపారు.

## కౌంటింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయాలి**

**జాయింట్ కలెక్టర్ ఎం నవీన్**



శ్రీకాకుళం, మే 21మేజర్ న్యూస్ : జూన్ 4వ తేదీన నిర్వహించే కౌంటింగ్ కోసం ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన సార్వత్రిక ఎన్నికలు కౌంటింగ్ నిర్వహణ ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి నవీన్ మాట్లాడుతూ ఒకొక్క హాల్లో అబ్జర్వర్ కి ఒక సహాయకులు ఉండాలన్నారు. లేబర్ ఆరెంజ్మెంట్ సంబంధించి డ్వామా పిడి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.శిక్షణా తరగతులకు సంబంధించి మొదటి విడత ర్యాండమైజేషన్ మే 25న జరగనుండగా, దీని కోసం చేపట్టాల్సిన పనులపై కూడా సమీక్షించారు. తరగతుల నిర్వహణ కోసం ఎన్నికల కమిషన్ నిర్దేశించిన సూచనల ననుసరించాలన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పై పూర్తి శిక్షణ అందజేయాలని, 23వ తేదీన ఆర్ఓలకు ఎ.ఆర్.ఓలకు కూడా శిక్షణా తరగతులు జరుగనున్నాయన్నారు. లెక్కింపు ప్రక్రియకు సంబంధించి మూడు అంచలలో శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. మీడియా సెంటర్ ఏర్పాట్లపై జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారితో సమీక్షించి చేపట్టవలసిన పనులపై సమీక్షించి తదుపరి సూచనలు అందజేశారు.ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం తదితర ఏర్పాట్లు పై డిప్యూటీ సి.ఇ. ఓతో సమీక్షించి సమీక్షించారు. కౌంటింగ్ హాల్ ఏర్పాట్లపై ఆరా తీసి కౌంటింగ్ హాల్ ఏర్పాట్లపై ఈసీఐ సూచనలు తప్పక పాటించాలని, సిసిటివి ఏర్పాట్లు, వీడియోగ్రాఫర్స్ ఏర్పాట్లు పై సూచనలు అందజేశారు. అనంతరం సెక్యూరిటీ ఏర్పాట్లుకు సంబంధించి మొబైల్ కలెక్షన్ కౌంటర్, మెటల్ డిటెక్టర్, ట్రాఫిక్ మేనేజ్మెంట్ ఏర్పాటుపై పోలీసులకు సూచనలు అందజేశారు. నిరంతరం విద్యుత్ అందుబాటులో ఉండేలా చూడాలని, ఆటో చార్జర్స్, లైటింగ్ ఏర్పాట్లు పై ట్రాన్సకో ఎస్ ఈ కి పలు సూచనలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలు ఏర్పాట్లపై సూడా విసి కి, కౌంటింగ్ కేంద్రంలో కావలసిన స్టేషనరీ ఏర్పార్టులపై జిల్లా పరిషత్ సీఈఓకి తగు ఆదేశాలు జారీ చేశారుఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, జిల్లా పరిషత్ సిఈఓ వెంకటేశ్వర రావు, సూడా వి.సి ఓబులేసు, సర్వశిక్షాఅభియాన్ పీవో జయప్రకాశ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఎన్ఐసి సిరాజ్, కిరణ్, డి.సి.ఓ బాలాజీ నాయక్, ఎస్ ఈ ట్రాన్సకో ఎన్.కృష్ణమూర్తి, డి.టి.సి చంద్రశేఖర్ రెడ్డి, డ్వామా పీడీ చిట్టి రాజు, డిప్యూటీ సిఈఓ వెంకట్ రామన్, ఆర్ అండ్ బి ఎస్ ఈ జాన్ సుధాకర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సుధ, ఫైర్ ఆఫీసర్ మోహన్ రావు, ఎల్.డి.ఎం సూర్య కిరణ్, ఐ సి డి ఎస్ పి.డి. శాంతిశ్రీ, సివిల్ సప్లయిస్ డిఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జన సందోహం నడుమ పాత బొబ్బిలి, గొల్లపల్లి సిరిమాను

**ఆకట్టుకున్న బిళ్ళ వేషాలు, ప్రభలు**

**చిరు జల్లు లతో ఇబ్బందులు గురైన భక్తులు**

బొబ్బిలి:మే 21 :మేజర్ న్యూస్:బొబ్బిలి పట్టణం లోని గొల్లపల్లి,పాత బొబ్బిలి అమ్మ వారి పండుగలు మంగళవారం ఘనంగా జరిగింది. ముందుగా పాత బొబ్బిలి సరే పోలమ్మ అమ్మవారి సిరిమాను సాయింత్రం నాలుగు గంటల కు పాత బొబ్బిలి నుంచి బయలు దేరింది. అనంతరం గొల్లపల్లి అమ్మ వారి సిరిమాను సాయింత్రం 6 గంటల కు గొల్లపల్లి నుంచి ప్రారంభం అయ్యింది. సాయింత్రం సమయం లో చిన్న పాటి చిరు జల్లు లతో భక్తులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఈ మేరకు బళ్ళ వేషాలు, ప్రభలు భక్తులు ను ఆకట్టుకుంది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు ,సిఐ నాగేశ్వరరావు సమక్షంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. పాత బొబ్బిలి , గొల్లపల్లి అమ్మవారి సిరిమాను ను వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి దర్శించుకున్నారు. అలాగే బొబ్బిలి రాజులు మాజీ మంత్రి సుజయ్ నాయనా, ఉమ్మడి అభ్యర్థి బేబినాయన తదితరులు అమ్మ వారి సిరిమాను ను దర్శించుకున్నారు.

## మిమ్స్‌లో అరుదైన శస్త్ర చికిత్స,

నెల్లిమర్ల మేజర్ న్యూస్ మే 21మిమ్స్ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స చేసినట్లు ఆర్థోపెడిక్ హెచ్ఓడి డాక్టర్ శశిభూషణరావు వెల్లడించారు. ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విజయనగరం పట్టణ పరిధి విటి అగ్రహారానికి చెందిన ఎ జ్యోతి(33) పుట్టుక నుంచి వెన్నుముక వైకల్యం కారణంగా వెన్ను నొప్పి, రెండు కాళ్ల నొప్పి, తిమ్మర్లతో చాలా ఇబ్బంది పడేవారని ఆయన చెప్పారు. ఆమెకి సుమారు ఆరు గంటలు పాటు మిమ్స్ హాస్పటల్ డాక్టర్ల బృందం కష్టపడి. క్లిష్టమైన, అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి వెన్ను వైకల్యాన్ని సరిచేసి వెన్ను వంకరని తొలగించామని మీడియా సమావేశంలోతెలియజేశారు. విజయనగరంలో మొట్ట మొదటి సారి గా మిమ్స్ ఆసుపత్రిలో ఈ అరుదైన శస్త్రచికిత్స చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం జ్యోతి రోజువారీ పనులు ఎలాంటి ఇబ్బంది లేకుండా తన పనులు చక్కగాచేసుకుంటున్నారని మిమ్స్ డాక్టర్లు తెలిపారు. రోగి జ్యోతి మాట్లాడుతూ తన రోగం కోసం అనేక ఆసుపత్రులు తిరిగినా ఫలితం లేకుండా పోయిందని. కొంతమంది డాక్టర్లు ఈ రోగానికి ఐదు లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలియజేశారని మాకు ఆర్థిక స్తోమత లేక మిమ్స్ హాస్పటల్ డాక్టర్ శశిభూషణ్ రావు కు విషయాన్ని తెలియజేశామని మిమ్స్ డాక్టర్ శశిభూషణ్ ధైర్యంగా ఉండమని భరోసా కల్పించారని .మిమ్స్ హాస్పటల్లో మీకు పైసా ఖర్చు లేకుండా వైద్యం చేస్తామని ధైర్యాన్ని కల్పించారని జ్యోతి తెలిపారు



చివరికి మిమ్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా తనకు శస్త్రచికిత్స చేసి నయం చేశారనివైద్యులకు మిమ్స్ డాక్టర్లు నాకు ఎంతో ధైర్యాన్ని కలిగిస్తూ నా కుటుంబానికి ఆనందాన్ని కలిగించారని.మిమ్స్ డాక్టర్లకు రుణపడి ఉంటానని కన్నీళ్ళతో. కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ శశిభూషన్ తో పాటు, వైద్యులు యశ్వంత్, యూనిట్ ఇన్చార్జి విజయభూషన్, డాక్టర్లు రాజశేఖర్, సతీష్, ప్రవీణ్, ఆర్థోపెడిక్ ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో మెడికల్ సూపరింటెండెంట్ కె వెంకటేశ్వరరావు, అనస్థీషియా బృందం సహకారంతో శస్త్రచికిత్స నిర్వహించారు.

## అరకులోయలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఊరేగింపు



అరకులోయ, మే21, మేజర్ న్యూస్:అరకులోయలో కొలువు దీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగా, పద్మావతి అమ్మవార్లను మంగళవారం ఊరేగించారు. అలివేలు మంగా, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల సందర్భంగా అరకులోయ పట్టణంలో భక్తజనం శ్రీ వెంకన్న, అమ్మవార్లను ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టింది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పూజా కార్యక్రమాల అనంతరం ఊరేగింపు కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీ వెంకన్న దేవాలయం నుంచి ప్రధాన రహదారి మీదుగా మండల రెవెన్యూ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్ మీదుగా పురవీధుల్లో సాంప్రదాయబద్దగా దైవమూర్తుల ఊరేగింపు కొనసాగింది. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. ఊరేగింపు సందర్భంగా థింసా నృత్యాన్ని ప్రదర్శించారు. సార్వత్రిక ఎన్నికల నియమ, నిబంధనలను పాటిస్తూ భక్తులు స్వామి, అమ్మవార్ల ఊరేగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ కమిటీ, శ్రీ వెంకన్న ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు శీలం.అప్పలరామ్, సమర్ధి రఘునాథ్, పాంగి.అప్పు, పాడి చందు, లకే. బొంజిబాబు,గెమ్మెలి.బాబురావు, అర్జున్, కామేష్, పైడిరాజు, ప్రధాన అర్చకులు వరుజుల.బాలగణేష్, వరుజుల.భానుగణేష్, భక్తులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్ సెర్చ్ నిర్వహణ.

**.నర్సీపట్నం సబ్ డివిజన్ లో పోలీసులు విస్తృత తనిఖీలు**

**తనిఖీల్లో 71 వాహనాలు కారు**

**బొలెరో ఆటో తదితర వాహనాలు స్వాధీనం**

**నిబంధనలు అతిక్రమించి అల్లర్ల సృష్టిస్తే రౌడీషీటర్స్ తెరుస్తాం. నగర బహిష్కరణ చేస్తాం**

**నర్సీపట్నం డియస్పీ జి ఆర్ ఆర్ మోహన్...**

. నర్సీపట్నం అర్బన్ మే 21 మేజర్ న్యూస్: శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మురళీకృష్ణ ఐపియస్ గారి ఆదేశాల మేరకు నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని బీసీ కాలనీ, పెదబొడ్డేపల్లి గ్రామాలలో మంగళవారం డీఎస్పీ మోహన్ ఆధ్వర్యంలో కేంద్ర పోలీసు. స్పెషల్ బెటాలియన్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలిసి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మోహన్ మాట్లాడుతూ. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఎవరైనా వ్యక్తులు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని నర్సీపట్నం డిఎస్పి మోహన్ హెచ్చరించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నర్సీపట్నం మున్సిపాలిటీలో కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. . పట్టుకున్న వాహనాలను నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ లో వచ్చామని సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లాలని తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశంలో డిఎస్పి మోహన్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఫలితాలు వెలువడే వరకు ప్రజలందరూ సమయం పాటించి, పోలీసులకు సహకరించాలన్నారు. ఇప్పటికే రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించామని, మరికొంతమంది వ్యక్తులపై రౌడీషీటర్స్ ఓపెన్ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు. ముందస్తు చర్యల్లో



భాగంగా మంగళవారం ఉదయం నర్సీపట్నం మున్సిపాలిటీలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామన్నారు. బొంతు రాంబాబు %బా/శీ% బొంతు అప్పారావు నర్సీపట్నం టౌన్ పిఎస్ లో డిసి షీట్ కలిగివున్న వ్యక్తిని పాయకరావు పేట పిఎస్ కేసు 164/2024 లో ముద్దాయిగా ఉండడం వలన రాంబాబు ని పట్టుకొని తదుపరి చర్యనిమిత్తము పాయకరావుపేట పోలీసు వారికి అప్పగించారు. ఈ తనిఖీలలో ఎలాంటి పత్రాలు లేకుండా ఉన్న 71 ద్విచక్ర వాహనాలను, ఆటో, కారు, బొలెరో ఆటో వాహనాలను గుర్తించి, పోలీస్ స్టేషన్ క తరలించమన్నారు. వీటికి సరైన పత్రాలు చూపించి. వాహనాలను తీసుకు వెళ్ళవచ్చు అన్నారు. అదేవిధంగా ఎన్నికల ఫలితాలపై బెట్టింగులు నిర్వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని, అలాగే 144, 30 పోలీస్ సెక్షన్లు అమలులో ఉన్నాయని, ఎక్కడ నలుగురికి మించి గుంపులుగా ఉండకూడదని, ర్యాలీలు సమావేశాలు నిర్వహించరాదని రాజకీయ నాయకులు ప్రజలు అర్థం చేసుకొని పోలీసులకు సహకరించాలని డిఎస్పి జి ఆర్ ఆర్ మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరావు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతి కుమార్ ఎస్సై సుధాకర్ ఎస్సై ఉమామహేశ్వరరావు.తదితరులు పాల్గొన్నారు.

## నెల తల్లి బాగు అనే కార్యక్రమం ఏర్పాటు.

గుర్ల మే 21 (మేజర్ న్యూస్)నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు అనే నినాదంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఖరీఫ్ సీజన్లో తొలకరి వర్షాలు ముందుగా రైతులందరూ నవధాన్యాలు సాగు చేయాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ సూర్యకుమారి గారు రైతులకి గెడ్డపువలస గ్రామమంలో సలహాలు సూచనలు ఉపయోగాలు వివరించడం జరిగింది. ఎకరానికి 12 కేజీలు విత్తనాలు చల్లుకోవాలి తద్వారా నేల సారవంతంగా ఉంటుంది నేల ఎల్లపుడూ తేమగా ఉంటుంది వివరణ ఇచ్చారు నేలలో ఉండే సూక్ష్మజీవులు సమృద్ధిగా అభివృద్ధి చెంది మొక్కలకు అందిస్తాయి నేలకోతకి గురకాకుండా ఉంటుంది చెప్పారు.పశువుల మేతకు ఉపయోగపడుతుంది. అని వివరించారు. ఈ సంవత్సరం ప్రతి రైతు తనకున్న విస్తీర్ణంలో నవధాన్యాలు సాగు చేయించాలని కోరారు.ఈ నవధాన్య కిట్లు రైతు భరోసా కేంద్ర పరిధిలో రైతులకు అందుబాటులో ఉంచుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జి సింహాచలం, రాము, తుమ్మగంటి సుశీల, చీడి రామకృష్ణ,సిగ అనసూయ,మీసాల గోవిందరావు ,రైతులు పాల్గొన్నారు.

## ఎస్ ఇజెడ్ ఫార్మా కంపెనీలు రసానిక వ్యర్థ జలాలుతో నిండిపోన పూడిమడక ఉప్పు టేరు.



అచ్చుతాపురం మే 21 మేజర్ న్యూస్..ఉప్పుటేరులో గత కొన్ని నెలలు గా, ఎస్ ఇజెడ్ ఫార్మా కంపెనీలు,వ్యర్థాలతో నింపేస్తున్నారు.ఈ కంపెనీలు రసాయనిక కాలుష్య వాటర్ తో పాటుగా పార్మా ల్యాబ్ లో ఉపయోగిస్తున్న వింత జీవులు,పాములు సంచారంతో ఉప్పు టేరు మొత్తం కాలుష్యంతో నిండిపోయింది.పెద్ద ఎత్తున చేపలు చనిపోతున్నాయిఈ కాలుష్యం వలన ఉప్పు టేరుకు ఆనుకొని ఉన్న ప్రజలుకు ఉప్పుటేరు తీవ్రమైన దుర్వాసనతో నిండిపోవడం తో,తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.ఉప్పుటేరుపై ఆధారపడి జీవిస్తున్న,మత్స్యకార్లు,ఉప్పు కార్మికులు,గ్రామస్తులు,అధిక సంఖ్యలో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు,ఉప్పుటేరు కాలుష్యం పైన గాని, వింత పాములు సంచారం పైన ఇప్పటిటైనా? ప్రభుత్వ అధికారులు తక్షణమే! స్పందించి,ఈ కాలుష్యంనకు కారణమైనటువంటి,వారిని గుర్తించి, ఆయా పరిశ్రమ యాజమాన్యాలపై చట్టపరమైన తగు చర్యలు తీసుకొని,ఉప్పుటేరు కాలుష్యం వలన నష్ట పోయిన మత్స్యకారులు,ఉప్పు కార్మికులకు,తగు నష్ట పరిహారం చెలించి,ఉప్పు టేరు మొత్తంను శుద్ధి-చేయించాలని డిమాండ్ చేతున్నాం.లిఇప్పటికే ఈ ఉప్పుటేరు కాలుష్యంపై అనేక సార్లు,జిల్లా కలెక్టర్ గారికి, ఏపిఐఐసికి, పిసిబి వారికి, అర్ డి ఓ,తహసీల్దార్ అచ్చుతాపురం వారికి,ఎన్ని పిర్యాదు లు చేసిన ఏటివంటి స్పందన రాలేదుపూడిమడక గ్రామం పూర్తిగా చేపల వేట పైనే ఆదరిపడి బ్రతుకుతున్నారుఈ ఫార్మా కంపెనీలకు సంబంధించిన వ్యర్థాలను రాత్రి పూట రహస్యంగా ఉప్పుటేరులోకి విడిచి పెట్టడం వల్ల, పెద్ద ఎత్తున చేపలు తరచూ చనిపోవడం జరుగుతుంది.ఉప్పుటేరుపై ఆధారపడి జీవిస్తున్నఅనేకమంది మత్స్యకారులు,ఉప్పు కార్మికులు జీవనోపాధి కోల్పోయి తీవ్రంగా నష్టపోతున్నారు.గత కొన్ని నెలలుగా కంపెనీ లు నుంచి విడుదలయ్యే రసానికి వ్యర్ధాలతో పాటుగా, ఫార్మా ప్రయోగశాలలో ఉపయోగించే పాములును కూడ విడిసిపెడుతున్నారు.దీనివల్ల గ్రామంలో ఉన్న ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.దశాబ్దాలకాలంలోఎప్పుడూలేనిబివిధంగాఈ వ్యర్థాలతో కూడిన వింత పాములు సంచారంతోఏరక ్మైనకొత్తబివై రస్వాపిస్తుందోననిమత్స్యకారు లుతీవ్ర ఆందోళనచెందుతున్నారు.ఇచ్చిన పిర్యాదు పై,ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? రసాయనిక ఫార్మా వ్యర్థాలు ఉప్పుటేరులో కి, ఎవరు కలుపుతున్నారు? ఎలా వస్తున్నాయి?, కాలుష్యం కు కారణమైన వార్ని గుర్తించి, వారిపై తగు చర్యలు తీసుకోని పక్షంలో, మత్స్యకార్లు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళన కార్యక్రమాలు చేపడతమని హెచ్చరిస్తూ అధికారులుకు వివరించారు.

## ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలి



నర్సీపట్నం అర్బన్ మే 21 %శ్రీ% మేజర్ న్యూస్ నర్సీపట్నం మండలం పాత.లక్ష్మీపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కార్మికులతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సభ్యులు పర్యటించారుజిల్లా ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడుమాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి కూలీల బడ్జెట్ గతం కంటే తగ్గించుకుంటూ వస్తూ గ్రామాలలో ఉన్న ఉపాధి కూలీలకు ఉపాధి అవకాశం లేకుండా వలసలు పోయే విధంగా ఆలోచన చేస్తూ వేసవిలో మండుటెండలో ఉపాధి పని చేస్తున్నప్పటికీ పని దగ్గర టెంట్ గాని, నీరు మజ్జిగ పని సమయంలో ప్రమాదాలు గురైన పట్టించుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నారుసగటు పని దినముగాను 600 రూపాయలు, 200 రోజులు పని దినములు పెంచాలని, పని సమయంలో మరణించినప్పుడు 20 లక్షల రూపాయలు కుటుంబానికి ఇచ్చే ఆదుకోవాలని, అన్ని రాయితీలు ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెలుగుల అర్జున్ రావు, ఉపాధ్యక్షుడు చోడే శ్రీనివాస్ చౌదరి, రైతుసంఘం జిల్లా నాయకులు గొల్లు గురు బాబు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు ఆహ్వానం

విజయనగరం కలెక్టరేట్ మే 21(మేజర్ న్యూస్):విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ గ్యారేజీ వద్ద ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ వద్ద హెవీ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న 16 వ బ్యాచ్ కు ప్రజా రవాణా అధికారి సిహెచ్ అప్పలనారాయణ సర్టిఫికెట్లు అందజేశారు. భవిష్యత్తులో మంచి డ్రైవర్స్ గా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్న 17 వ బ్యాచ్ నందు చేరుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. డిపో మేనేజర్ శ్రీనివాసరావు నేడు ప్రకటన తెలిపారు. లైట్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగి 21 సం నిండిన వారు ఈ వెహికల్ లైసెన్స్ డ్రైవింగ్ ట్రైనింగ్ కు అర్హులు. మొత్తము శిక్షణ 40 రోజుల పాటు వుంటుంది. కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరచు కావాలని మనవి. వివరాలకు వివరములకు ఈ క్రింది ఫోన్ నంబర్స్ ను సంప్రదించగలరు 9959225620 9866649336 , 7382924030.ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ డిపో మేనేజర్ జె శ్రీనివాసరావు డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్ డి ఎన్ రాజు పాల్గొన్నారు

## నేటి యువతకు బూర్లె.పైడినాయుడు పుట్టినరోజు ఆదర్శం కావాలి..!

గుర్ల మే 21 (మేజర్ న్యూస్) మండలం ఫకీరుకిట్టలి పంచాయతీ గురునాయుడుపేట గ్రామానికి చెందిన మాతృభూమి సేవా సంఘం స్వస్ అధ్యక్షులు అయిన బూర్లె.పైడినాయుడు పుట్టినరోజు వేడుకల్లో భాగంగా స్వచ్ఛంద రక్తదానం శిబిరం మరియు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాధన యువజన సంఘం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న ఈ రోజుల్లో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని పైడినాయుడు పుట్టినరోజు నేటి యువతకు ఆదర్శం కావాలని అన్నారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాతృభూమి సేవ సంఘం స్వస్ అధ్యక్షులు పైడినాయుడు మాట్లాడుతూ ఒకానొక సందర్భంలో మా కుటుంబంలో మా పిన్ని గారికి బ్లడ్ అవసరమైందని, నాకు తెలిసిన నాయకులకు నేను కాల్ చేశాను అని వాళ్లు లిఫ్ట్ చేయకపోవడం మేము చాలా ఇబ్బందులు పడ్డామని మాలాంటి ఇబ్బంది ఇంకొకరు పడకూడదనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు..ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు, ఎన్విఎన్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు గారు, ఉత్తరాంధ్రచెరువుల పరిరక్షణ సమితి ఈశ్వరరావు గారు, అమ్మ సేవా సమితి లక్కీశేఖర్, స్వచ్ఛ పొగిరి సేవా సంస్థ, రాము హ్యాండ్ సొసైటీ మనోజ్, సాధన యువజన సంఘం దుర్గాప్రసాద్, ఏ.టు. జెడ్ ఈవెంట్స్ చంద్రశేఖర్.. యమునా తారక్.. దివ్యాంగుల మల్టీ క్యాలెండర్ షో నుంచి బుజ్జి, రమ్య, సింగర్ జోస్నా, డ్యాన్సర్ నాగమణి, రేలారే రేలా గౌరీ శంకర్, జాన్ రాగోలు.రమేష్ నాయుడు, రాగోలు ప్రకాష్, బార్నాల పైడినాయుడు, గోపి, శివ, సురేష్, దుర్గారావు, రౌతు నాగరాజు, రామకృష్ణ, పెద్ద వెంకన్న , రావ నాయుడు,సిద్దు, పవన్,శ్రీను,రాము, లోకేష్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు